



# మనం

MANAM

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 7 జూన్ 2026

4 పేజీలు





# సురక్షిత చిత్తూరు - మీ భద్రత మా బాధ్యత



- ఎస్పీ తుషార్ డూడి
- మాదకద్రవ్యాల నిర్మూలన – సైబర్ నేరాల నివారణ – రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యం.

చిత్తూరు జూన్6 మనం న్యూస్: చిత్తూరు జిల్లా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన "సురక్షిత చిత్తూరు – మీ భద్రత మా బాధ్యత" అనే వినూత్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని శనివారం చిత్తూరు పట్టణంలోని సంతపేటలో గల ఆర్.ఆర్. గార్డెన్స్‌లో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నాన్ కేడెర్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర రాజు, చుడా చైర్మన్ కటారి హేమలత, జిల్లా పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ప్రారంభ కార్యక్రమంలో భాగంగా సురక్షిత చిత్తూరు లోగో, కార్యక్రమ లక్ష్యాలను సబ్ – డివిజన్ డి.ఎస్పీ జె.వెంకటనారాయణ ప్రజలకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, మాట్లాడుతూ ప్రజల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని అన్నారు. నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే నేరాలు జరగకుండా ముందస్తుగా అవగాహన కల్పించడం మరింత ప్రభావవంతమైన విధానమని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు."సురక్షిత చిత్తూరు" కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి కాలనీ ప్రతి కుటుంబానికి భద్రతా సందేశాన్ని చేరవేసి ప్రజల్లో అప్రమత్తత, బాధ్యత చట్టాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని ఎస్పీ తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పోలీసులకు భాగస్వామిగా మారినప్పుడే నేరరహిత, సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సామాజిక, సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవడానికి అవగాహన అత్యంత ముఖ్యమని అన్నారు. మహిళలు, చిన్నారుల రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ భద్రత, రోడ్డు భద్రత వంటి అంశాలపై సమగ్రంగా ప్రజలను చైతన్యపరిచే ఈ కార్యక్రమం జిల్లాకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువత ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని భద్రతపైఅవగాహనపెంపొందించుకోవాలనిసూచించారు.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూప్రజల సంక్షేమం కోసం చిత్తూరు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన ఈవినూత్నకార్యక్రమంఅభినందనీయమని అన్నారు. నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు యువతను సరైన మార్గంలో నడిపించే సామర్థ్యం ఈ కార్యక్రమానికి ఉందని పేర్కొన్నారు. సురక్షిత చిత్తూరు లక్ష్యాలను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా నాయుడు పేటకు చెందిన నటరాజ కళాక్షేత్ర బృందం అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు అందించింది. మహిళలు, చిన్నారులపై నేరాలు, ప్రేమ పేరుతో మోసాలు మరియు ఎలోప్మెంట్, మాదకద్రవ్యాల వ్యసనం వల్ల కలిగే దుష్పరిణామాలపై సందేశాత్మక నాటికలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆలోచింపజేసింది.నాటికలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విలువైన సందేశాలను అందించిన కళాకారులను జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర అతిథులు ఘనంగాసన్మానించిఅభినందించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ యం. దేవదాస్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# నవ చైతన్య ఏఐ స్క్రీనింగ్ యాప్ పై శిక్షణ కార్యక్రమం



శాంతిపురం మండలం జూన్ 6 మనం న్యూస్:నవ చైతన్య ఏఐ స్క్రీనింగ్ యాప్ పై అంగన్వాడీ కార్యకర్తల కోసం మఠం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉమెన్ వెల్ఫేర్ మరియు చైల్డ్ డెవలప్మెంట మరియు వైద్య శాఖ సమన్వయంతో ఐసిడిఎస్ సీడీపీఓ కల్పన వైద్యాధికారి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.శిక్షణలో భాగంగా నవ చైతన్య ఏఐ యాప్పు ( ఏ వన్ అప్లికేషన్ )ఎలా ఉపయోగించాలి, పిల్లల అభివృద్ధి సంబంధిత సమాచారాన్ని ఎలా నిర్వహించాలి అనే అంశాలను వివరంగా వివరించారు. అదేవిధంగా 0-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో కనిపించే సాధారణ అభివృద్ధి లక్షణాలు, ఎదుగుదలలో జాప్యంఉన్న పిల్లలను గుర్తించే విధానం, పిల్లల మెదడు అభివృద్ధికి తోడ్పడే వివిధ ఆటలు, కార్యకలాపాల గురించి శిక్షణ అందించారు.మండలంలోని అంగన్వాడీ కార్య కర్తలందరికీ రెండు బ్యాచులుగా శిక్షణను ఇవ్వడం జరుగుతుందని అందులో శనివారం మొదటి బ్యాచ్ కు శిక్షణ విజయవంతమైందన్నారు. శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి,తగిన సేవలు అందించేందుకు,మరింత సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని సంబంధిత అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడీపీఓ కల్పన, సూపర్వైజర్ సుగుణ ద్రాక్షయని,సుజాత మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలలో అనధికార హకర్ల గంజాయి బ్యాచ్ రాడ్లతో హల్చల్

- నిద్రపోతున్న పోలీస్, టిటిడి నిఘా వ్యవస్థ
- భయబ్రాంతులతో పరుగులు పెట్టిన భక్తులు



తిరుమల,జూన్ 06, మనం న్యూస్:పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల గంజాయి హాకర్లతో నిండి పోయింది. తిరుపతిలో గంజాయి సేవించి తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్, శ్రీవారి ఆలయం ముందు క్యులలో అనధికారంగా వ్యాపారాలు చేస్తూ నిత్యం పోలీసు,విజిలెన్స్ కనుసన్నల్లో అక్రమ వ్యాపారులు వందల మంది చేరిపోయారు.శుక్రవారం రాత్రి ఆధ్యాత్మిక క్షేత్రం నిర్ఘాంతపోయే ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుపతికి చెందిన లక్ష్మీదేవి,శక్తి బాలాజీ మరో నలుగురు, గోగులకోటీ, శ్రీనివాసులు మరో నలుగురు ఒక వర్గంగా విడిపోయి రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. క్యులలో అక్రమంగా చొరబడి వ్యాపారాలు చేస్తూ విజిలెన్స్,పోలీసులకు మామూళ్లు ఇస్తూ వ్యాపారాలు చేసేవారు. ఒక వర్గం మరో వర్గంపై దాడులకు దిగడం పుణ్యక్షేత్రంలో అలజడి చోటు చేసుకుంది. ఇంత దారుణ ఘటనలు జరుగుతున్నా పోలీసులు నిద్రావస్థలో ఉన్నారని తిరుమల స్థానికులు చర్చించుకొంటున్నారు. 6 నెలల క్రితం ఒక హకర్ హత్య కూడా జరిగింది. తిరుమల భద్రత డొల్లతనం భయటపడుతున్నా శనివారం యాదేచ్ఛగా అక్రమ వ్యాపారులు వున్నారు. 1750 సీసీ కెమెరాల వున్నా అధికారులు ఉదయం ప్రముఖులు దర్శనం అయిపోయిన వెంటనే వారి విధులు ఐపోయినట్టు భావిస్తున్నారు.

**శుక్రవారం రాత్రి 10.22 గంటలకు**

టెలిఫోన్ ఎక్చేంజ్ రోడ్డు లో ఉన్న దుకాణాలకు పరుగులు పెడుతూ రెండు వర్గాలు చేరుకున్నాయి. అక్కడే ఆహారం తింటున్న భక్తులు వీరి హడావిడి చూసి పరుగులు పెట్టారు. సమీపంలో దుకాణం వద్ద గెరిటలు, రాడ్లతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు. అక్కడి నుండి పరుగులు పెడుతూ డిఎంబీ రోడ్డుపై లేపాక్షి అండర్ బ్రిడ్జ్ లో మరోసారి పిడిగుద్దులు పెడుతూ దారుణంగా దాడులకు దిగారు.ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి సుమారు గంట పాటు పడి ఉన్న పట్టించుకున్న వారే కరువయ్యారు. ఇలాంటి ఘటనలతో అయినా టిటిడి తేరుకుని కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి.

- తిరుపతి నగరంలో మెగా డ్రగ్స్ టెస్టింగ్ కార్యక్రమం నిర్వహణ
- రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు కౌన్సిలింగ్ – సన్మార్గంలో నడవాలని సూచన




తిరుపతి జూన్6 మనం న్యూస్ : తిరుపతి జిల్లాలో గంజాయి , డ్రగ్స్ శాంతిభద్రతలు కాపాడటమే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశమని అందుకోసం అనేక అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఎస్ పి సుబ్బరాయుడు తెలిపారు శనివారం తిరుపతి సబ్ డివిజన్ పరిధిలో గంజాయి,డ్రగ్స్, శాంతిభద్రతలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి,ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, తిరుపతి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ భక్తవత్సలం ఆధ్వర్యంలో, సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొని ఈరోజు తిరుపతి నగరంలోని ఇందిరా మైదానంలో "డ్రగ్స్ పై దండయాత్ర" కార్యక్రమంలో భాగంగా మెగా డ్రగ్స్ టెస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనుమానిత వ్యక్తులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించి, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తిరుపతి సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులు (సస్పెక్ట్స్) నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులను ఇందిరా మైదానానికి పిలిపించి ప్రత్యేక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వారి ప్రవర్తన, జీవన విధానం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చట్టబద్ధమైన జీవితం గడపాలని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడంతో పాటు, కుటుంబ సంక్షేమం, జీవనోపాధి మరియు వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.డ్రగ్స్ టెస్టుల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు చట్టపరమైన చర్యలతో పాటు కౌన్సిలింగ్ అందించి, వారి జీవితాల్లో సానుకూల మార్పుతీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత విద్య, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 (ఈగల్) లేదా 112 కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే "డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఈగల్ సెల్ సీఐ, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ తో దొంగ ఓట్లు తొలిగింపు

- నరసింహ యాదవ్




తిరుపతి, జూన్ 6 మనం న్యూస్ : దొంగ ఓట్లకు తాగు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026)తో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగానిర్వహించాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు శనివారం పాత తిరుచానూరు రోడ్డు లోని రామ గ్రాండ్ హోటల్ లో తిరుపతి ఒకటవ క్లస్టర్ లో ఇన్చార్జి కృష్ణ యాదవ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి నరసింహ యాదవ్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు.జిల్లాలో ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేయాలని నరసింహ యాదవ్ అన్నారు.ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా వివరాల ను కచ్చితంగాను, డూప్లికేట్ నమోదు గుర్తింపు, చిరునామా మార్పులు, చేర్పులు మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను బిఎల్ ఒ లతో కలిసి తెలుగు దేశం పార్టీ బిఎల్ఎలు ఇంటింటికి వెళ్లి సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహింశాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన చేపట్టి ఓటరు జాబితాల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడీపి తరపున ముని చంద్ర, యూనిట్ ఇన్చార్జులు నాగరాజ యాదవ్, రెడ్డప్ప నాయుడు, రామ,శాంతి,సురేష్, నందా,నాగరాజు,నీలిమ, పెంచలయ్య ,బాలరాజ ,సుదర్శన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు.



తిరుమల, జూన్ 06,మనం న్యూస్:తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి టిజి భరత్,తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్,నటుడు రవితేజ కొడుకు మహధన్ కూతురు మోక్షద వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.




# వేణుగోపాలునికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద శేష వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు

- చిత్తూరు జిల్లా. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం. కార్వేటినగరం మండలం

కార్వేటి నగరం.జూన్.6. మనం న్యూస్ .కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం ధ్వజారోహణం జరిగింది. ఆలయంలో స్వామివారికి సుప్రభాత సేవ మేల్కొల్పు శుద్ధి తోమాల సేవ మొదటి గంట, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి వేద పండితులు మ వైఖానస ఆగమ శాస్త్రా తంగా, పూజలు చేశారు. తర్వాత సుగంధ పరిమాళాలు వెదజల్లే పుష్పాలు ఆభరణాలతో అలంకరించి సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ధ్వజారోహణ. కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రిని సుబ్రమణ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులు అందజేశారు. రాత్రి పెద్ద శేష వాహనంపై ఉత్సవ వర్లు తిరువీధి ఉత్సవం నిర్వహించారు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని చలువ పందరి లతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ అధికారిగా చంగల్ రాయులు, కంకణ భట్టాచార్యులు మురళీకృష్ణ ప్రధాన అర్చకులు గోపాల ఆచార్యులు శబరినాథ్ చక్రవర్తి, తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికలపై అఘాయిత్యానికి పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం!

● మీ భద్రత మా బాధ్యత సీఐ గోపి

పూతలపట్టు జూన్ 6 మనం న్యూస్:మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠినంగా శిక్షిస్తామని పూతలపట్టు సీఐ గోపి హెచ్చరించారుపూతలపట్టు మండలం, పంటపల్లి గ్రామము నందు "పల్లెనిద్ర" కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు ఇందులో భాగంగా సిఐ గోపి మాట్లాడుతూ ధైర్య-స్పర్శ , మహిళలు చిన్నపిల్లలు పట్ల జరిగే నేరాలు, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వినియోగం దాని వలన కలిగే నష్టాలు గురించి వివరంగా పంటపల్లి గ్రామస్తులకు వివరించారు అదేవిధంగా "మీ భద్రత మా బాధ్యత" అనే థీమ్ మహిళల భద్రతపై అవగాహన కల్పించారు మహిళలలను చైతన్య పరిచేందుకు భరోసా ఇస్తున్నామన్నారు శక్తి యాప్ నియోగం ఫైబర్ నేరాలు డిజిటల్ అరెస్టు చైన్ స్నాచింగ్ మహిళల అక్రమ రవాణా సోషల్ మీడియా భద్రత తదితర ముఖ్యమైన అంశాలపై మహిళలకు దిశా నిర్దేశం చేశారు ప్రజల భద్రత మహిళా రక్షణ నేరాల నివారణ ప్రజలకు మరింత సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే పోలీసుల యొక్క లక్ష్యమన్నారు ప్రజలు పోలీసు శాఖకు ఉన్న సంబంధాలు మరింత బలోపేతం చేయడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తామన్నారు ప్రయాణం చేసేటప్పుడు యువకులు హెల్మెట్స్ ధరించడం వలన సుఖ ప్రయాణం చేయవచ్చునని వారికి సూచించారుబాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాలు యొక్క ఉపయోగం పోలీసులు- ప్రజల మధ్య స్నేహపూర్వకమైన సంబంధములు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునందు సుమారు 100 మంది గ్రామస్తులు పాల్గొనడం జరిగినది. అత్యవసర పరిస్థితుల్లో 112,1930, వన్ 1098,టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు పోలీసులు అందుబాటులో ఉంటారని పోలీసుల సేవను వినియోగించుకోవాలని సిఐ గోపి ప్రజలకు సూచించారు

## హరినామ సంకీర్తన ద్వారానే ముక్తికి మార్గం: చంద్రమౌళి



తిరుపతి జూన్ 6, మనం న్యూస్ : కలియుగంలో భగవంతుని సన్నిధికి చేరుకునేందుకు హరినామ సంకీర్తన, నామస్మరణ, భజన మార్గాలే అత్యంత సులభమైనవని ప్రముఖ ప్రవచనకర్త చంద్రమౌళి పేర్కొన్నారు. రాయలసీమ రంగస్థలి మరియు భజన మండలి సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయ మాడవీధుల్లో ప్రతి శనివారం నిర్వహిస్తున్న నగర సంకీర్తన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత రెండున్నర ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటన తిరునామాలు అలంకరించుకుని, మేలతాళాలు, మంగళ వాయిద్యాల నినాదాల మధ్య హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులతో కలిసి హరినామ సంకీర్తనలు ఆలపించిన చంద్రమౌళి మాట్లాడుతూ, కలియుగంలో నామసంకీర్తన ద్వారానే దైవానుగ్రహాన్ని సులభంగా పొందవచ్చని శాస్త్రాలు పేర్కొన్నాయని వివరించారు. హరినామ స్మరణ మనసుకు ప్రశాంతతను, జీవితానికి ఆధ్యాత్మిక దిశను అందిస్తుందని తెలిపారు. ఆధ్యాత్మికతకు నిలయమైన తిరుపతి వంటి పుణ్యక్షేత్రంలో స్థానిక భక్తులు ప్రతి శనివారం నగర సంకీర్తన నిర్వహించడం గొప్ప సేవ అని కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా భక్తి, సామరస్యం, సత్సంగం పెంపొందడంతో పాటు ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందని పేర్కొన్నారు. భజన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, భాస్కరాచారి, మునప్ప గారి మునినాధ రెడ్డి, వాసు దేవ రెడ్డి, అన్నూరు మునిరత్నమాచారి, చంద్రబాబు నాయుడు, కన్నప్ప గారి కేశవులు, విజయ భాస్కర్ రెడ్డి, గుండాల గోపీనాథ్, రామకృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, పురుషోత్తం యాదవ్, మిట్టపల్లి బ్రహ్మానందం, సిద్దవరం వెంకటాద్రి, శ్రావణి, జ్యోతి, జయమ్మ, అరుణమ్మ, పద్మావతి, కల్పన, పార్వతి, కళ్యాణి, సిద్ధమ్మ, సుశీల, కళాకారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలు ప్రారంభం



● బొజ్జల బృందమ్మ, రావెళ్ళ మునిరాజా నాయుడు

శ్రీకాళహస్తి జూన్ 6 మనం న్యూస్:తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ఆటోలను ఘనంగా ప్రారంభించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, మండల అధ్యక్షుడు రావెళ్ల మునిరాజు నాయుడు ఈ ఆటోలను ప్రారంభించారు.పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా ముందుగా కొబ్బరికాయ కొట్టి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ లక్ష్యంగా మండలాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ ఎలక్ట్రిక్ ఆటోలు దోహదపడతాయని తెలిపారు. డీజిల్ వాహనాలతో పోలిస్తే కాలుష్యం తగ్గడంతో పాటు నిర్వహణ ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.సురేంద్రనాథ్,డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్,గుడిమల్లం ఆలయ చైర్మన్ గిరి నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనంజయ నాయుడు, తంగేళ్లపాలెం సింగిల్ విండో బ్యాంక్ చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్ ,9 వ భూత్ యూనిట్ ఇంచార్జ్ లెక్కల. మురళి నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి అలియాస్ సుబ్రహ్మణ్యం, సుధాకర్ యాదవ్, ఏజీపీ కమలాకర్, చేమూరు టిడిపి బూత్ కన్వీనర్ ముని,రాఘవరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పవన్ నాయుడు,మల్లీ గుంట ఎస్సి బూత్ ఇంచార్జ్ కే శంకర్ మండల అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









## నేటి నుంచి పాలేటమ్మ జాతర

తిరుపతి జూన్ 6 మనం న్యూస్ : ప్రముఖ రచయిత సంఘ సేవకులు డాక్టర్ గోపాల్ ను శనివారం సాయంత్రం

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

● కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి (ఎఫ్.ఏ.సి) తెలిపారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈట్ స్ట్రీట్ సమీపంలోని డివైడర్లపై మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిషనర్ తెలిపారు. భవిష్యత్ తరాలకు సంపూర్ణమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన ప్రకృతిని కాలుష్యం నుండి కాపాడుకుందాం అనే నినాదంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం బారి నుండి మన భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడి కనీస బాధ్యత అని తెలిపారు. పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని బహుమతిగా అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.ప్రసాద్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో మెగా శాఖాహార ర్యాలీ





పుత్తూరు : జూన్,06, మనం న్యూస్ శాఖాహార జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పుత్తూరు పట్టణంలో త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం సభ్యులు భారీ శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ తిరుపతి రోడ్డు, అంబేద్కర్ సర్కిల్ మీదుగా పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది. కర్నూలు నుంచి ప్రారంభమైన ఈ అవగాహన యాత్ర రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తూ అక్టోబర్ 1న ముగియనుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శాఖాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలమని, పప్పులు, గింజలు, విత్తనాలు, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందిస్తాయని తెలిపారు. మాంసాహారంలోనే ఎక్కువ బలం ఉంటుందనే అపోహలను వీడి, ఆరోగ్యకరమైన శాఖాహారాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# బరైటీస్ బల్క్ టెండర్ రద్దుకై..

● జూన్ 8న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం.

● సిఐటియు నేతలు వెల్లడి.





తిరుపతి జూన్ 6 మనం న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు వద్ద నున్న మంగంపేట లో లభిస్తున్న బరైటీస్ ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతి చేసే బల్క్ టెండర్ను రద్దు చేయాలని కోరుతూ జూన్ 8వ తేదీన విజయవాడలో సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు శనివారం తిరుపతిలోని యశోద నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. జయ చంద్ర, టి సుబ్రమణ్యం వెల్లడించారు. మంగంపేటలో లభిస్తున్న బ రైటీస్ ఖనిజాన్ని దేశ ప్రయోజనాల కోసం కాపాడుకోవాల్సిన పాలకులు తనకు నచ్చిన ఎంప్రద కంపెనీకి నిర్ణయించిన రేటు కన్నా తక్కువగా ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 300 కోట్ల రూపాయలు నష్టం జరుగుతుందన్నారు. ప్రైవేట్ మైనింగ్ మాఫియాను ప్రోత్సహించి వారికి వేలకోట్ల ప్రజాధనాన్ని స్వాహా చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు.గత ప్రభుత్వం 20వేల కోట్లకు రూపాయలు పైగా అవినీతికి పాల్పడిందని ప్రస్తుత గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ఒక ప్రైవేటు కంపెనీ కోట్ల రూపాయలు విలువైన ఖనిజాన్ని లూటీ చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. బరైటీస్ ఖనిజాన్ని పౌడర్ గా తయారు చేయడానికి మంగంపేటలోని 170 కంపెనీల వరకు ఉన్నాయని, ఈ కంపెనీలలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పుడున్న ఖనిజాన్ని రెండు మూడు ఏళ్లలో ఖాళీ చేయించడం కోసం ఎంప్రద కంపెనీకి టన్నుకు 500 రూపాయల వరకు తగ్గించి విదేశాలకు ఎగుమతి చేసుకోవడానికి బల్క్ టెండర్ పేరుతో అనుమతులు ఇచ్చిందన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మంగంపేట ప్రాంతంలో అనేక గ్రామాల రైతులు వేల ఎకరాలు భూములు త్యాగం చేయడం వల్లనే ఏపీఎండిసి వేలకోట్ల రూపాయలు ధనాన్ని ఆర్జిస్తుందన్నారు. మిల్లుల్లో పనిచేసే కార్మికులకు పొట్టలు కొట్టి ఎంప్రద కంపెనీకి లాభాలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఏపీఎండిసి లో పనిచేసే కార్మికులను ఇంతవరకు రెగ్యులరైజ్ చేయలేదని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు తీవ్రమైన అన్యాయం చేసిందని, ఇప్పటికీ వీరికి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏళ్లు కాపాడుకోవాల్సిన బరైటీస్ ఖనిజాన్ని తక్కువ కాలంలో ఊడ్చేయడం వల్ల మంగంపేట ప్రాంతం ఎడారిగా మారిపోతుందని అన్నారు. మంగంపేట బరైటీస్ ని పరిరక్షించుకోవడం కోసం, విదేశాలకు ఎగుమతి చేసే బల్క్ టెండర్ రద్దు చేయడం కోసం జరుగుతున్న ఉద్యమంలో అందరూ కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పి. ముని రాజా, ఆర్.లక్ష్మి పాల్గొన్నారు.

# పిచ్చాటూరు మండలంలో రూ.57 లక్షల 65 వేలతో 22 జల సంరక్షణ పనులు

● నీటి సంరక్షణ పనులతో మండలంలోని 1375 ఎకరాలకు సాగునీటి లబ్ధి



తిరుపతి జూన్ 6 మనం న్యూస్: బండరాళ్ళు,రప్పలు ముళ్ళకంపలతో మూసుకుపోయి గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా, నిర్మానుష్యంగా ఉన్నకాలువలనుజలధార–జలహారతి ద్వారా తిరిగి ఉపయోగకరంగా తీసుకునిరావడం, రాబోయే వర్షాలకు ఈ కాలువలు జలాలతో కళకళలాడే దృశ్యాలు కన్పిస్తున్నాయి. పిచ్చాటూరు మండలం, రామాపురం గ్రామ పంచాయితీ నందు జలధార–జలహారతి ద్వారా రూ.3,34,267/- లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఫీడర్ కాలువ పనికి శ్రీకారం చుట్టారు. రామాపురం గ్రామ పంచాయితీ నందు ఒక కాలువ 1,500 మీటర్లు, పూడికతీత పనులు చేపట్టడం జరిగింది. 4 మీటర్లు వెడల్పులు, 1500 మీటర్లు పొడవు గల పనులను 35 మంది ఉపాధి శ్రామికులతో చేపట్టారు. ఈ కాలువల ద్వారా వచ్చే నీరు రామాపురం వద్ద గల 670 ఎకరాల సామర్థ్యం గల కారూరు చెరువుకు చేరుతుంది. ఈ చెరువు కింద ఓబులురాజు కండ్రిగ, ఎస్.ఆర్.కండ్రిగ, పులిగుండ్రం మరియు అడవికొడిబేడుకు చెందిన 535 మంది రైతులు ప్రధానంగా పంట వరి, శెనగ, చెరుకు, జొన్నలు సాగు చేసుకుంటున్నారు. ఈ చెరువు కింద 110 బోర్లు, 26 బావులు వున్నాయి. ఈ గ్రామస్థులు జలధార–జలహారతి పథకం ద్వారా పనులు చేపట్టడంతో నీటి ఎద్దడిని అధిగమించి భూగర్భ జలాలలో నీటి సాంద్రత పెరుగుతుందనే నమ్మకం ఏర్పడింది. తద్వారా ఈ ఏడాది ఈ ప్రాంత రైతులకు ఒక శుభప్రదమైన ఏడాదిగా భావిస్తున్నారు. ప్రతి ఏటా ఒక పంట చేతికి రావడం కూడా కష్టతరంగా ఉండే ఈ ప్రాంత రైతులకు జలధార–జలహారతి పథకం ద్వారా పనులు చేపట్టిన తరువాత సంవత్సరానికి 3 పంటలు చేతికి అందుతాయి అని నమ్మకం కలిగింది.జలధార – జలహారతి పథకం ద్వారా 1060 పనిదినాలతో ఉపాది శ్రామికుల ద్వారా పనులు కల్పించడం జరుగుతోంది. ఈ మూడు కాలువలు ఒకదానితో ఒకటి అనుసంధానమై రాబోయే వర్షపు నీరు అంతా కారూరు చెరువుకు చేరడంతో నీటి మట్టం పెరిగి పంట పుష్కలంగా చేతికి అందుతుందనే ఆశ రైతుల్లో చిగురించింది. ఈ పని తరువాత పరిశుభ్రమైన కాలువలు చూసాక సంవత్సరానికి 3 పంటలు చేతికి వస్తుందనే భరోసా కలిగింది. అంతే కాకుండా చెరువులలోను, బావులలోను, బోర్లలోనూ నీరు పెరిగే అవకాశం మార్గాలు కనిపిస్తున్నందున తిరిగి వ్యవసాయం చేయాలనే ఆశ చిగురించింది. అంతేకాకుండా పశువులు, గొర్రెలు, మేకలు లాంటి మూగ జీవాలకు త్రాగు నీటి కొరత కూడా తీరనుంది.

రామాపురం గ్రామ పంచాయితీలో జలధార–జలహారతి పథకం ద్వారా చేపట్టిన కాలువ పూడికతీత పనులు రైతులకు కొత్త ఆశలు నింపాయి. 1,500 మీటర్ల కాలువ శుభ్రపరిచిన తరువాత కారూరు చెరువులో నీటి మట్టం పెరిగి, భూగర్భ జలాల నిల్వలు మెరుగుపడతాయి. దీని ఫలితంగా రైతులు సంవత్సరానికి మూడు పంటలు పండించే అవకాశం ఉందని నమ్మకం కలిగింది.

# ఇబ్బందులకు తెర.. ఎల్ఏ సాగరం వద్ద రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

● తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తికి కేంద్ర మంత్రి స్పందన



తిరుపతి,జూన్ 06,మనం న్యూస్:జాతీయ రహదారి-71 ఆరు లేన్ల విస్తరణ పనుల కారణంగా నాయుడుపేట సమీపం లోని మందబయలు, కారుమంచివారి ఖండ్రిగ, కానూరు, తాళ్వాయపాడు హరిజనవాడ గ్రామాలతో పాటు అవని అపార్ట్‌మెంట్‌కు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత గ్రామాల ప్రజలు, అవని అపార్ట్‌మెంట్ నివాసితులు ఈ ఫిబ్రవరిలో తిరుపతి ఎంపీ గురుమూర్తిని కలిసి సమస్యను వివరించారు.నాయుడుపేట సమీపంలోని ఎల్ఏ సాగరం వద్ద వెళ్లే మార్గం మూసివేయబడటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన లేఖలో వివరించారు.ఈ లేఖకు బాక్స్ బ్రిడ్జ్ నిర్మించినప్పటికీ సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో ఆయా గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోయిందని, దీంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి అదనంగా సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ, సమస్య పరిష్కారం కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, రైతులు ప్రతిరోజూ నాయుడుపేట పట్టణానికి కేంద్ర రహదారుల శాఖ మంత్రి అజయ్ టమ్టా స్పందిస్తూ, సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తికి పంపిన లేఖలో వివరాలను తెలియజేశారు. ఏప్రిల్ 12న ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. పరిశీలనలో కిలోమీటర్ 54.800 నుంచి 55.100 వరకు ఉన్న బండ్ల బాటను ఆ ప్రాంత ప్రజలు నాయుడుపేట పట్టణానికి చేరుకునేందుకు వినియోగిస్తున్నట్లు గుర్తించామని, జాతీయ రహదారి నిర్మాణం కారణంగా ఆ అనుసంధానం దెబ్బతిన్న విషయాన్ని కూడా అంగీకరించారు.

ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి చర్యలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్‌లోనూ, కేంద్ర మంత్రిత్వ శాఖల వద్ద నిరంతరం కృషి కొనసాగిస్తానని తెలిపారు.

## జనవాణికి 54 వినతులు:తిరుపతి ఎమ్మెల్యే



తిరుపతి టౌన్, జూన్ 06, మనం న్యూస్: జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నిర్వహించిన జనవాణి కి 54 వినతులు అందాయి.శనివారం ఉదయం తన కార్యాలయంలో జనవాణి నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు రెండు, సహాయ కమిషనర్ కు 12, ఎస్ ఈ కి 12, ప్రణాళిక విభాగానికి 4, ఆరోగ్య అధికారికి 3,హౌసింగ్ కు 7, టీటీడీకి సంబంధించి 7, తహసిల్దార్ కు సంబంధించి 3, కలెక్టర్ కు ఒకటి, వెటర్నరీ జేడీ కి ఒకటి, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కు ఒకటి, రుయా ఆస్పత్రి సూపరిండెంట్ కు ఒకటి, నారాయణ స్కూల్ ఏజిఎం కు ఒక వినతి పత్రం వచ్చాయి. ఈ వినతి పత్రాలను శాఖల వారీగా విభజించి సంబంధిత అధికారులకు పంపినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులకు వాటిని చేర్చి పరిష్కరించడమే లక్ష్యంగా జనవాణి నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ ఓ రవి, డిఈ మహేష్, ఎస్పీ డీసీఎల్ ఏఈ ఉమాపతి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గోపాల్ కు ఘన సత్కారం



పీలేరు జూన్ 6 మనం న్యూస్:పీలేరు చిత్తూరు జాతీయ రహదారి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పక్కనున్న జీసస్ నగర్ వీధిలో కాపరస్తులు గత ఆరు నెలలుగా దారి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు శనివారం మనం న్యూస్ తో ఆ వీధిలో నివాసముంటున్న మనోదయరెడ్డి మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి వీధిలోకి వెళ్లాలంటే రాకపోకలకు దారి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆ వీధి నుండి ప్రధాన రహదారికి రావాలంటేనే గగనంగా మారిందని అసలే దారి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మేము జాతీయ రహదారి పనుల్లో భాగంగా వీధిలో ప్రధాన మురుగునీటి కాలువను త్రవ్వేశారు దానిని పట్టించుకున్న పాపాన పోలేదు. అసలే స్కూల్ సీజన్ వీధిలో పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు మహిళలు ఉద్యోగస్తులు వృద్ధులు మెయిన్ రోడ్ లోకి రావాలంటేనే సాహసం చేయాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా జాతీయ రహదారి పనులు చేసే ముందు ఆ వీధికి దారి ప్రత్యామ్నాయం చూపించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని అలా దారి సమస్య చూపని పక్షంలో ఆ వీధి ప్రజలందరూ రోడ్డు మీదకు వచ్చి ధర్నా కార్యక్రమాల్లో నిర్వహించాల్సి ఉంటుందని మనోదయ రెడ్డి, బాషా ఆ వీధి మహిళలు తెలిపారు.


## సహకార సంఘాల ద్వారా రైతులకు 24 లక్షల రుణాలు

● సింగిల్ విండో అధ్యక్షులు సీతప్ప



రామసముద్రం, జూన్ 6: మనం న్యూస్ :రైతుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మండల రైతు సహకార సంఘం అధ్యక్షుడు గజ్జల సీతప్పఅన్నారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో రైతులకు మంజూరైన రూ.24 లక్షల రుణాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీపై రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఇదేనన్నారు. కార్యక్రమంలో సీఈఓ చంద్రశేఖర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చిత్తూరులో జిల్లా జడ్జిని కలిసినశ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు



శ్రీకాళహస్తి జూన్ 6 మనం న్యూస్ : శ్రీకాళహస్తికి చెందిన బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం చిత్తూరు జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకాళహస్తిలో జడ్జెస్ ఎవరిని వేయలేదని కేసులు పెండింగ్ ఎక్కువగా ఉందని జడ్జెస్ను వేయవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా శ్రీకాళహస్తిలో లిఫ్ట్ సౌకర్యం లేదని కక్షిదారులు న్యాయవాదులు రెండు అంతస్తు ఎక్కడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్కు బిల్డింగ్ లేదని దానిని కూడా సాంక్షన్ చేయమని అడుగ్గా ,జిల్లా జడ్జి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆరంభాకం ముని ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ అంకయ్య, సెక్రటరీ తులసీరామ్, సీనియర్ న్యాయవాదులు కన్నలి ప్రభాకర్ రెడ్డి ,కే కుమార్ పాల్గొన్నారు

## చౌడేపల్లి మండలంలో నిరాజనాలబండపై సత్యప్రమాణాలు

● శనివారం పూజలు.



చౌడేపల్లి, జూన్ మనం న్యూస్:అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలోని సత్యప్రమాణాలకు ప్రసిద్ధి చెందిన రాజనాలబండ శనివారం భక్తులతో కిక్కిరిసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.పుంగనూరు మండలం నేకొంది గ్రామపంచాయతీ పరిధిలోని ఇటుక నెల్లూరు కి చెందిన వి శ్రీరాములు s/o గుర్రప్ప దొంగలించబడ్డ బావి మోటార్ తిరిగి లభించడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లా కలకడ మండలంవెనుగొండ పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రెడ్డప్ప సన్నాఫ్ లక్ష్మన్న వీరు గత 20 రోజుల క్రితం టమాటా నారు దొంగలించబడింది అని సత్తు ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండకు వచ్చి రసీదు కట్టి గ్రామ ప్రజలను ప్రమాణకానికి రావాలని కోరారు అయితే ఒక్కరోజు ముందుగానే రెడ్డప్ప పొలంలో టమోటా అన్నారు తిరిగి లభ్యమయింది వారు కూడా రాజన్నల బండ ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు స్వామి మహిమగా భావించారు.

## నేటి నుంచి పాలేటమ్మ జాతర



సోమల జూన్06 మనం న్యూస్ :సోమల మండలం కందూరు గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ పాలేటమ్మ తిరుణాల ఆది సోమవారాల్లో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాతరలో ఆదివారం ఉదయం పొంగుపాలు అమ్మవారి ఊరేగింపు సిద్ధ పూజ జరుగుతుంది. అలాగే రాత్రికి చాందిని బళ్లు ఊరేగింపు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సోమవారం వేకువజాము నుంచి గ్రామస్తులచే బోనాలు విశేష పూజలు ఉంటాయి. సాయంకాలం నాలుగు గంటలకు కలిపాట రాత్రి 8 గంటలకు అమ్మ వారికి పుష్ప పల్లకి సేవ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కందూరు తమ్మి నాయని పల్లి వల్లిగట్ల కామిరెడ్డి గారి పల్లి పంచాయతీల ప్రజలు జాతర నిర్వహణలో ఉన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి "నవ చేతన" భరోసా-!

● పిల్లల ఎదుగుదలలో లోపాలు గుర్తింపునకు ఏఐ స్క్రీనింగ్-!




పూతలపట్టు/ ఐరాల జూన్ 6 మనం న్యూస్"పి ల్లల ఎదుగుదలలో లోపాలను గుర్తింపునకు ఏఐ స్క్రీనింగ్ ఉపయోగపడుతుందని చిన్నారుల ఆరోగ్యానికి "నవచేతన " భరోసా అని శిశుసంక్షేమ శాఖ పీడీ వెంకటేశ్వరి పిలుపునిచ్చారు శనివారం ఐరాల మండలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పలుకు సంబంధించిసిడిపిఓ నిర్మల ఆధ్వర్యంలో కాణిపాకం ఆగరంపల్లి జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల నందు నవచేతన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పిడి వెంకటేశ్వరి మాట్లాడుతూ శారీరక మానసిక అభివృద్ధిని ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ ఎనేబుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఫర్ 0.6 సంవత్సర పిల్లలకు ఎదుగుదల లోపల అంశాలపై శిక్షణ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలకు ట్రైనింగ్ లో అనుమానాస్పద లక్షణాల కనిపిస్తే చిన్నారులను జిల్లా ప్రాంతీయ జోక్య కేంద్రాలకు డి ఈ ఐ సి రెఫర్ చేసి అవసరమైన సేవలు అందిస్తామన్నారు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల డిసిపి నజరీన్ కాణిపాకం పీహెచ్ డాక్టర్ స్వాతి సింధూర్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## జలధార ఫీడర్ చానల్ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో




శాంతిపురం మండలం జూన్ 6 మనం న్యూస్:కడపల్లె గ్రామ పంచాయతీ పోదూరు గ్రామములో జరుగుచున్న జలధార ఫీడర్ చానల్ పనులను ఎంపీడీఓ తనిఖీ చేశారు. ఈ సంధర్భముగా ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్ మాట్లాడుతూ జలధార కార్యక్రమము క్రింద మండలమునందు 43 పనులకు గాను మొత్తం 2.28 కోట్ల రూ,,లు మంజూరు మంజూరు అయిందని ఈ పనులన్నీ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఎంపీడీఓ కోరారు. రాబోవు వర్షాకాలములో చెరువులలో నీటి సామార్థ్యం పెరిగి, బోర్లు రీ చార్జ్ కాబడి నీటి సమస్య తగ్గుతుందని ఎంపీడీఓ తెలిపారు. ఉపాధి హామి పథకము క్రింద చేపట్టిన సిమెంటు రోడ్లు, చెక్ డ్యాంలు, గోకులం షెడ్లు, పశువుల నీటి తొట్టెలు, సోక్ పిట్లు మల్బరీ యూనిట్లకు సంభంధించి గత ఆర్థిక సం,,రము నందు పెండింగు వున్న 6.67 కోట్ల రూ,,లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు/వెండరు ఖాతాలకు జమ అయిందని ఎంపీడీఓ తెలిపారు. ఇంకనూ మిగిలిన 60 పనులకు సంభంధించి సుమారు 62 లక్షల రూ,,లు జమ కావలసి వున్నదని ఎంపీడీఓ తెలిపారు. దీనిని లబ్దిదారులు గమనించి సదరు పనులు చేసి వున్నచో వారి ఖాతాలకు నగదు జమ కాకుండా వుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీఓ కోరారు ఈ కార్యక్రమములో స్థానిక పంచాయతీ అభివృద్ధి అధికారి అంజద్ బాషా, క్షేత్ర సహాయకులు బాలకృష్ణ ఉపాధి హామి కూలీలు పాల్గొన్నారు.

## చిన్నారులకు నవచేతనలో కొత్త పుంతలు -ఎంఈఓ సతీష్ బాబు

● లక్ష్యసాధనలో భాగస్వామ్యులవుందాం...! సూపర్వైజర్లు నాగమణి, భారతి




చిన్నగొట్టిగల్లు (ఎర్రావారిపాలెం) జూన్ 6 మనం న్యూస్: చిన్నారుల మానసిక వికాసానికి అవసరమైన సరి కొత్త విషయాలను తెలుసుకోవడానికి నవ చేతన కార్యక్రమమే కీలకం అని ఎంఈఓ 2 సతీష్ బాబు అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.శనివారం ఎర్రావారిపాలెంలో అంగన్వాడీ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో నవచేతన స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా డాక్టర్ లీనా కుమారి మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదలలో శారీరక మానసిక అభివృద్ధి తొలి దశలో కనిపించే లోపాలను ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకుంటే వారి భవిష్యత్తును మెరుగుపరచవచ్చునన్నారు. డాక్టర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని 4డి ఎస్ అంశాలు గురించి వివరించారు.ఎర్రావారిపాలెం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధిలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చునని పేర్కొన్నారు..చిన్నగొట్టిగల్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే వారి బాల్య దశ నుంచే ఆరోగ్యం, పోషకాహారం, మానసిక వికాసంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు నవచేతన కార్యక్రమం ద్వారా లక్ష్య సాధనలో భాగస్వామ్యులవుదామని సిబ్బందిని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా చిన్నారుల ఎదుగుదలను శాస్త్రీయంగా పర్యవేక్షించే అవకాశం లభిస్తోందని తెలిపారు.అంగన్వాడీ కార్యకర్తలు కే.నాగరాజమ్మ, ఎన్ నాగరాజమ్మ లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లలను విజ్ఞాన వంతులను చేయడంలో తల్లి కీలక పాత్ర పోషించాలన్నారు..తల్లి బిడ్డల సంరక్షణ కోసం ఎన్నో విషయాలను వివరిస్తూ కూటమి ప్రభుత్వ సరికొత్త ఆలోచనతో నవ చేతన, ఆధార్ శిల పుస్తకాలు అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమం లో మల్లీశ్వరి, రాజేశ్వరి, సుజాత, రెడ్డి రాణి, సుభాషిణి,సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## బొలోర వాహనం డికొని ద్విచక్ర దారునికి గాయాలు

రామసముద్రం, జూన్ 6 మనం న్యూస్ :రామసముద్రం మండలం బాపనవారిపల్లి బస్టాప్ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటకలోని కదిరేపల్లికి చెందిన శంకరప్ప (42) ద్విచక్ర వాహనంపై రామసముద్రం నుంచి మదనపల్లి మార్కెట్కు అల్లనేరేడు కాయలు తీసుకెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జూన్ 8వ తేదిన జరగాల్సిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు

● జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు:జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 06, మనం న్యూస్ :జిల్లాలో జూన్ 09 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల పర్యటనల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సోమవారం నాడు నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 09 (మంగళవారం ) న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొం టున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా , డివిజన్ , మండల స్థాయి అధికారులు వివిధ విధులను నిర్వ హిస్తున్నందున జిల్లా వ్యాప్తంగా సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్ )కార్యక్రమాన్ని రద్దు పరుస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు .ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ.



తొట్టంబేడు, జూన్ 06,మనం న్యూస్. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం పర్యావరణహితమైన నూతన ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను బొజ్జల బృందమ్మ స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.స్వచ్ఛ భారత్ లక్ష్యంగా, మండలాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు,కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణహిత వాహనాలు ఎంతగానో దోహదపడతాయిని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మునిరా జానాయుడు, జయచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై ప్రగతి సంస్థ అవగాహన కార్యక్రమం.




శ్రీకాళహస్తి రూరల్,జూన్ 06,మనం న్యూస్.ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత గ్రామాలైన బివి పురం, పాపనపల్లి, దొడ్లమిట్ట, ఎర్రగుడిపాడు గ్రామాల్లో విద్యార్థులకు సద్వినియోగం చేసేందుకు పర్యావరణం, మొక్కల పెంపకం, వాతావరణ కాలుష్యం నివారణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం పై అవగాహన కల్పించారు. పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీయడం వృధాగా ఉన్న వస్తువులను సేకరించి వాటికి రంగులు వేసి అందమైన వస్తువులుగా రూపొందించడం తక్కువ ఖర్చుతో స్థానికంగా దొరికే వస్తువులతో కళాఖండాలుగా బాలలు బాలికలు తయారుచేసి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రగతి సంస్థ కో కన్వీనర్ రామచంద్ర విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు.

● రెడ్డివారి గురువారెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 06,మనం న్యూస్. గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని గ్రంథాలయాల చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ముందుగా గ్రంథాలయ అధికారులు లావణ్య హరిక్రిష్ణ విద్యార్థులు తో కలిసి రెడ్డివారి గురువారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ అంశములపై వ్యాసరచన, వక్తృత్వము, చిత్రలేఖనం,క్విజ్, పజిల్స్, చెస్, క్యారమ్ బోర్డ్,మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ రెస్ వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రలు అందజేశారు. ఆర్ పి బి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ని వాలంటీర్స్ ముని సుబ్బారెడ్డి, షణ్ముగం, యుగంధర్, మంజునాథ్, రేవతి లను సత్కరించారు.

## న్యాయం ధర్మం నిలబడే లాగా పోలీసు వ్యవస్థ పని చేస్తుంది : సీఐ యుగంధర్.



పీలేరు జూన్ 6 మనం న్యూస్:విధి నిర్వహణలోపోలీస్ పాత్ర పై విశ్రాంతి అధికారులు అభిప్రాయం. న్నమయ్య జిల్లా డిఎస్పి,ఎస్పి ఆదేశాల ప్రకారం విధుల నిర్వహణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర పై విశ్రాంత పోలీసు అధికారులు ఏఎస్ఐ వారధిరెడ్డి, ఎస్ఐ వెంకటరమణారెడ్డి, ఉమర్ అలీ, పిసి సిద్ధరామయ్య తమ అభిప్రాయాలను శనివారం పీలేరు అర్బన్ పోలీస్ స్టేషన్లో సిఐ యుగంధర్ సమక్షంలో విధుల్లో ఉన్నప్పుడు ప్రజల పట్ల పోలీస్ స్టేషన్లకు వచ్చే వారి పట్ల కుటుంబ సభ్యుల పట్ల వ్యవహరించిన తీరు తెన్నులు గురించి తమ విధుల్లో ఉన్నప్పుడు ఎదుర్కొన్న ఒత్తుడులు త్యాగాలు సహనాల గురించి తమ అభిప్రాయాలను పాత్రికేయులకు వివరించారు. సీఐ యుగంధర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన భూమికి పోషించేది కానిస్టేబుల్ స్థాయి నుంచి హెడ్ కానిస్టేబుల్ రైటర్ ఏఎస్ఐ,ఎస్ఐ, సిఐలని ఎవరికైనా ఆపదలు వచ్చినప్పుడు మొదట గుర్తు వచ్చేది మొదటి గడప తొక్కేది పోలీస్ స్టేషన్ కే అని శాంతి భద్రతల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తామని కొన్ని సమయాలలో ఒత్తిడికి తలగకుండా విధులు నిర్వహించవలసి వస్తుందని, దొంగతనాలు జరిగినప్పుడు అసాంఘిక కార్యక్రమాలపై మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్న వారికి చట్టపరంగా విధించే శిక్షలు పట్ల గాని జైలు నుండి విడుదలయ్యే ఖైదీల ప్రవర్తన పట్ల ఎలక్షన్ టైం లో జాతరలు ఉత్సవాల సమయంలో కుటుంబాలకు సైతం త్యాగం చేయాల్సి వస్తుందని కొన్నిసార్లు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని మొత్తానికి పోలీసు వ్యవస్థ అంటే పెద్దన్న పాత్ర వహించడమే అని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు అర్బన్ సీఐ యుగంధర్.

## నాగలాపురం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓ.కే. రోజ రాణి.



సత్యవేడు, జూన్ 06,మనం న్యూస్.నాగలాపురం తహసీల్దార్‌గాఒకే రోజా రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన హనుమాన్ నాయక్ డ క్కిలి మండలానికి బదిలీపై వెళ్లగా, నారాయణవనం తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఓ.కే. రోజ రాణి సాధారణ బదిలీపై నాగలాపురంకు విచ్చేశారు.

## బాల్య దశలోని చిన్న పిల్లలకు ముందస్తు ఎదుగుదల ఎంతో అవసరం




రామచంద్రాపురం : బాల్య దశలోని చిన్న పిల్లలకు ముందస్తు ఎదుగుదల ఎంతో అవసరమని చంద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ప్రదీప్ అన్నారు.రామచంద్రాపురం మండలంలోని అంగనవాడి కార్యకర్తలకు శనివారం కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఐ -ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్‌పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, తిరుపతి జిల్లా వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిణి ప్రదీప మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చంద్రగిరి పరిధిలో వున్న 0-6 సంవత్సరాల పిల్లల కోసం ఏఐ- ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎదుగుతూ ఉన్న బాల్య దశలోని చిన్న పిల్లల కోసం మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ శాఖ ఎన్నో రకాల పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ జావిద్ మాట్లాడుతూ పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, రక్తహీనత,ఏ బి డి విటమిన్ డెఫిషియన్సీ,వినికిడి సమస్యలు, చూపు సమస్యలు వంటి వాటిని గురించి తెలియజేశారు.ఈ యాప్ ద్వారా పిల్లలకు ఎలాంటి లోపాలు రాకుండా అందించవలసిన పౌష్టికాహారం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలుసు కోవచ్చానని చెప్పారు. ఈ యాప్ లోని విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మనీలా,రేవతి, సిబ్బంది, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం,అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## వాహన పత్రాలు కలిగి ఉండాలి

● నిబంధనలు పాటించాలి.. వాహనదారులకు ఆర్టీఓ హెచ్చరిక.




పీలేరు జూన్ 6 మనం న్యూస్:పీలేరు మండలం బోడుమల్ల వారి పల్లి ఫ్లైఓవర్ వద్ద శనివారం అన్నమయ్య జిల్లా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. అశోక్ ప్రతాప్ రావు, పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టీ.విజయ్ కుమారి ఆధ్వర్యంలో వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డార్లింగ్ లైట్ తప్పనిసరిగా వాహనాలు కమర్చాలని తెలిపారు. వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తదితర పత్రాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదని, అన్ని పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అధికారులు వాహనదారులకు సూచించారు. రహదారి భద్రత కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణను సందర్శించిన జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ చంద్రశేఖర్ నాయుడు



పుత్తూరు, జూన్ 6, మనం న్యూస్ విద్యార్థులకు ప్రాథమిక దశలోనే చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించడమే ఎఫ్‌ఎల్‌ఎన్ (పునాది అక్షరాస్యత, సంఖ్యా శాస్త్రం) కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.

పుత్తూరు మండల పరిధిలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరు రోజుల ఎఫ్‌ఎల్‌ఎన్, జ్ఞాన ప్రకాశ్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మూడవ రోజు సందర్శించారు. పుత్తూరు, వడమాలపేట, నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాలల 1, 2 తరగతులు బోధించే ఉపాధ్యాయులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనా-అభ్యసన కృత్యాలు, జాదూయి పిటారా కిట్ ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన చేపట్టాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కేఆర్‌పీలు, డీఆర్‌పీలు, సీఆర్ఎంటీలు, 266 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జూన్ 9 రాష్ట్రవ్యాప్త రాస్తారోకోను జయప్రదం చేయాలి

● చంద్రశేఖర్ రెడ్డి

పుత్తూరు, జూన్ 6, మనం న్యూస్:పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు నిరసనగా జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రాస్తారోకో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. పుత్తూరులో జరిగిన సీపీఐ డివిజన్ సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. ఇంధన ధరలు తగ్గించాలని, ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. జూన్ 9న జరిగే రాస్తారోకో కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి డి. మహేష్‌తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యతను పెంచేది గ్రంథాలయం-!

● *పూతలపట్టు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు --!

● గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



పూతలపట్టు జూన్ 6 మనం న్యూస్: పూతలపట్టు శాఖ గ్రంథాలయంలో గత నెల రోజులపాటు సమ్మర్ క్యాంపు శనివారంతో అట్టహాసంగా ముగిసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఉభయ జిల్లాల గ్రంధాలయ చైర్మన్ రెడ్డి గురవా రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల్లో జరుగుతున్న సమ్మర్ క్యాంపుకు రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ సమ్మర్ క్యాంపు రాష్ట్రమంతా జరుగుతుందన్నారు చిత్తూరు ఉభయజిల్లాలో కూడా చాలామంది విద్యార్థులు ఈ విజ్ఞానాన్ని అందుకు పూతలపట్టు గ్రంథాలయంలో కూడా ఈ విధంగా 40 మంది నేర్చుకోవడం చాలాఈ ఆనందంగా ఉంది అన్నారు. విజ్ఞాన భాండాగారాలను సద్వినియోగం చేసుకొని విద్యను పంచుకొని చాలా విజ్ఞానవంతులు అయినారని దానికి గ్రంధాల అధికారులు అందరూ కూడా మంచి చేయూతనిచ్చి ఈ 40 రోజులు కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని కొనియాడారు. సభాధ్యక్షులు ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు , విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయంలో ఈ సమ్మర్ క్యాంపు జరగడం అందరికీ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉన్నదని విద్యార్థుల్లో విజ్ఞానాన్ని వెలికి తీసి వారికి నైపుణ్యతను చాటి చెప్పే విధంగా క్లాసులు బాగా జరిగాయని కొనియాడారు. పూతలపట్టు ఎంఈఓ వాసుదేవన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మంచి పుస్తక పఠ్నం జరగాలని మొదటి రోజు వచ్చి విద్యార్థులు పిలుపునివ్వడం జరిగిందని ఆ తర్వాత విద్యార్థులు అందరూ కూడా రోజు వచ్చి ఈ సమ్మర్ క్యాంపు గ్రంథాలయాల్లో జరిగినటువంటి 18 అంశాల పైన నేర్పించినటువంటి ఈ కార్యక్రమాలు అంతా కూడా విద్యార్థులకు బాగా ఉపయోగకరంగా ఉనిందని ప్రతి సంవత్సరం కూడా ఈ విధంగా సమ్మర్ క్యాంపు జరగాలని సూచించారు. అదేవిధంగా ఎంఈఓ 2 పూతలపట్టు జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యతను వెలికి చేయడానికి సమ్మర్ క్యాంపు గ్రంథాలయాల్లో మంచి స్థానం సంపాదించిందని గ్రంథాల అధికారులు ఈ విషయంపై చాలా బాగా స్పందించి విద్యార్థులకు ఇసోర్స్ పర్సన్స్ గా కొంతమందిని తీసుకొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడం చాలా సంతోషమని తెలియజేశారు. డ్రాయింగ్ , స్పోకెన్ ఇంగ్లీష్ , యోగా, అదేవిధంగా హార్ట్ క్రాఫ్ట్ , ప్రత్యేకంగాఇవ్వడం స్పోకెన్ ఇంగ్లీష్ కు స్పెషల్ గా వీళ్ళకి నేర్పించడం విద్యార్థుల్లో పాఠశాలలో చేరే ముందు వీళ్లకు ఒక మంచి హ్యాండ్ రైటింగ్ నేర్పించడం చాలా బాగుందని గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబును ప్రశంసించారు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఈ సమ్మర్ క్యాంపు గ్రంథాలయాల్లో పుస్తక పఠనం చేయడం సరైనటువంటి విద్యను అందించడం నిజంగా గ్రంథాలయాల ఎంతో గొప్ప వని ప్రశంసించారు. ప్రభుత్వ ఆలోచన కూడా చాలా మంచిదని ఎండలకు ఎక్కడ వెళ్లకుండా గ్రంథాలయాల్లో చదవడం తల్లిదండ్రులు ఇష్టమని వారు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని రోజుకి అర్ధ గంట అయినా గ్రంథాలయానికి వెళ్లాలని పుస్తకాలు పట్టణం ఎవరైతే చేస్తారో పత్రికలు ఎవరైతే బాగా చదువుతారు వాళ్లు మంచి ఉన్నత స్థాయిని అందుకుంటారని మంచి ఉద్యోగాలు సంపాదిస్తారని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. పూతలపట్టు కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూవిద్యార్థుల్లో మంచి నైపుణ్యతను పెంచే విధంగా ఇంగ్లీష్ గ్రామర్ యోగ మెడిటేషన్ క్యారం బోర్డ్,చెస్,ఇలాంటివి కార్యక్రమాలు జరిపినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం ఎలాగైనా జరపాలని వారు పిలుపునిచ్చారు. చివరగా విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు డ్రాయింగ్ పోటీల్లో వ్యాసరచన పోటీల్లో సాంగ్స్ పోటీల్లో స్పోకెన్ ఇంగ్లీష్ పోటీల్లో జీకే టెస్ట్ పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థులకు హాజరైనటువంటి విద్యార్థులకు అందరికి కూడా మెడల్స్ తో సర్టిఫికెట్స్ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి చేతుల మీదుగా ఎంపీడీవో నాగరాజు చేతుల మీదుగా ఎంఈఓ వాసుదేవన్ గారి చేతుల మీదుగా అదే విధంగా హెచ్ ఎం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది గ్రంధాల అధికారి తాళ్ల రవీంద్రబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు అందరికి కూడా బహుమతులు అదేవిధంగా స్నాక్స్ పిల్లలకి అన్ని వసతులు కల్పించి అన్నీ కూడా వారందరు కూడా భవిష్యత్తులో గ్రంధాలయాలకు అందరూ కూడా వచ్చి విజ్ఞానాన్ని పొందాలని గ్రంథాలయాల్లో మెంబర్షిప్ తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. రిసోరర్స్ పర్సన్ గా నాదముని, ఉపాధ్యాయులు కీర్తి , శాంతి మేడం వారికి చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి వారికి సాలువలతో సన్మానం చేశారు

### భక్తులు, ప్రజలు రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో

# పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చేపట్టండి .

● కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.



నగరంలో ప్రధాన కూడళ్ళు, భక్తులు, ప్రజల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా శుక్రవారం ఉదయం రైల్వేస్టేషన్, ఎస్.వి. నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. దుకాణాల వద్ద, అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్ ల వద్ద చెత్త కుప్పలు ఎక్కువగా ఉంటున్నాయన తెలిపారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి దుకాణం వద్ద చెత్త కుండీలు ఏర్పాటు చేసుకుని తడి, పొడి చెత్త వేరు చేసి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. మనల్ని అనారోగ్యం పాలు చేస్తున్న ప్లాస్టిక్ కవర్లు వంటివి వినియోగించరాదని, వినియోగిస్తే జరిమానాలు విధిస్తామని దుకాణదారులను హెచ్చరించారు. కాలువల్లో ఉన్న చెత్త, మట్టి శుభ్రం చేసి మురుగునీరు సజావుగా వెళ్లేలా చూడాలని ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లలిత, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, స్వర్ణవార్డు సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

### పిల్లల ఎదుగుదలలో

# లోపాల గుర్తింపునకు ఏఐ స్క్రీనింగ్!

● చిన్నారుల ఆరోగ్యానికి "నవచేతన " భరోసా--!

● పీహెచ్ డాక్టర్ ప్రియాంక సిడిపిఓ నిర్మల




పూతలపట్టు జూన్ 6 మనం న్యూస్:చిన్నారుల శారీరక మానసిక అభివృద్ధిని ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఉపయోగపడే స్క్రీనింగ్ విధానం పై పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక మహిళ ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల అంగన్వాడి కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సంబంధించిన ఐరాల ప్రాజెక్ట్ పూతలపట్టు మండలాలకు సంబంధించి శనివారం పూతలపట్టు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో పిల్లలలో లోపాల గుర్తింపునకు స్క్రీనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంకముఖ్య అతిథిగా పాల్గొన్నారు సిడిపిఓ ప్రాజెక్ట్ ఆఫీసర్ నిర్మల పూతలపట్టు ఐరాల మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు భారతి, రమాదేవి, పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ ఎనేబుల్ ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ ఏసిటి స్క్రీనింగ్ ఫర్ "జీరో పాయింట్ సిక్స్" 0.6 సంవత్సరాల పిల్లలకు ఎదుగుదల లోపాలను గుర్తించుట కొరకు అంశాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది చిన్నారుల మెదడు అభివృద్ధిలో తొలి మూడేళ్లు కీలకమని ఈ సమయంలో ఎదుగుదలలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చును అన్నారు అనంతరం సిడిపిఓ నిర్మల మాట్లాడుతూస్క్రీనింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్ తో పాటు ఆన్లైన్ ట్రాకింగ్ అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు స్క్రీనింగ్ లో అనుమానస్పద లక్షణాలు కనిపించిన చిన్నారులను జిల్లా ప్రారంభ జోక్య కేంద్రాలకు( డి ఈ ఐ సి ) రిఫర్ చేసి అవసరమైన సేవలు అందించినట్లు చెప్పారు పోషక ఆహారం తల్లిదండ్రుల భాగస్వామ్యం నిపుణుల సలహాలు ద్వారా అనేక అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోనే అధిగమించవచ్చని అన్నారు చిన్నారుల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని ఆ దశలోనే శారీరక మానసిక ఎదుగుదలలో లోపాలను గుర్తించి తగన చర్యలు చేపట్టేందుకు "నవచేతన" కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు సూపర్వైజర్లు భారతి రమాదేవి మాట్లాడుతూఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుల ద్వారా మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు అంగన్వాడి లో పనిచేసిన సిబ్బందికి శిక్షణ అందించడం ద్వారా అభివృద్ధి లోపాలను ప్రాథమిక దశలమే గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం సన్నిద్ధం చేస్తున్నట్లు తెలిపారు క్షేత్ర స్థాయిలో సి, డి, పి ,ఓ, లు సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రంలోనూ నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు పూతలపట్టు ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూగ్రామాల్లో గర్భిణీ తల్లులకు పోషకాహార విలువైన పౌష్టికాహారం కల్పించడంలో పాటు సాంఘిక సమస్యలపై గ్రామ సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు లోపాలు స్థితి ఇతర స్థితిగతులు ప్రారంభ దశలోనే గుర్తించడమే ఈ యాప్ ముఖ్య ఉద్దేశం అని కొనియాడారు "నవచేతన "యాప్ ద్వారా మూడు పద్ధతుల్లో అంటే పిల్లల పరిశీలన తల్లిదండ్రుల ద్వారా సమాచార సేకరణ ప్రత్యేక వినియోగంలో పిల్లలు అభివృద్ధిని అంచనా వేయలని తెలిపారు ఈ కార్యక్రమం కోసం 0.6 ఏళ్ల పిల్లలను 9 దశలకు విభజించి వయస్సు ఆధారంగా యాప్లో వచ్చే ప్రశ్నల ద్వారా 21 రకరకాల వెహికల్లలోఎదుగుదల లోపాలను గుర్తిస్తామని అన్నారు బాధితులు తక్షణ వైద్య సేవలు కోసం రెఫెరల్ సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు

## త్రాగునీటి కల్పనకు నిధులు కేటాయించండి.



తోట్టంబేడు, జూన్ 06,మనం న్యూస్. మండలం లోని గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎందుకోసంగా నిధులు కేటాయించాలని జడ్పీటీసీ సభ్యురాలు పి. అర్చనాదేవి జిల్లా జడ్పీ చైర్మన్ వాసన్న ని, జిల్లా సీఈఓ రవికుమార్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ విషయంపై స్పందించిన జిల్లా జడ్పీ చైర్మన్ వాసన్న జిల్లా సీఈఓ రవికుమార్ నాయుడు మండల తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.